**తేదీ: సెప్టెంబర్ 12, 2017**

**యు. పి. సివిల్ సెక్రటేరియట్ ప్రైమరీ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., లక్నో (ఉత్తర్ ప్రదేశ్) - జరిమానా విధింపు**

భారతీయ రిజర్వ్ బ్యాంక్, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు), సెక్షన్ 47 (A)(1)(c) (సెక్షన్ 46(4) తో కలిపి), క్రింద తమకు దఖలుపరచబడిన అధికారాలతో, యు. పి. సివిల్ సెక్రటేరియట్ ప్రైమరీ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., లక్నోపై ₹ **5,00,000** (కేవలం ఐదు లక్షల రూపాయిలు) నగదు జరిమానా విధించినది. పై చట్టంలోని, సెక్షన్ 27 ప్రకారం అవసరమైన 'రిటర్న్లు' ఎంతోకాలంగా సమర్పించనందున, రిజర్వ్ బ్యాంక్ ఎత్తి చూపిన లోపాలపై దిద్దుబాటు చర్యలు చేపట్టనందున, ఈ జరిమానా విధించబడింది.

రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన షో కాజ్ నోటీసుకు, బ్యాంక్ లిఖిత పూర్వకంగా జవాబు ఇచ్చి, దానిపై మౌఖిక వినతులుకూడా చేసినది. ఈ విషయంలో నిజానిజాలు మరియు బ్యాంక్ సమర్పించిన జవాబు పరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినట్లు, అవి నగదు జరిమానా విధించదగినవేనని, రిజర్వ్ బ్యాంక్ నిర్ధారణకు వచ్చింది.

**అజిత్ ప్రసాద్**

**అసిస్టెంట్ అడ్వైజర్**

**పత్రికా ప్రకటన: 2017-2018/708**